1943

17



సారథి వారి

# పంతులమ్మ

శ్రీ

# "పంతులమ్మ"

నిర్మాతలు

కథ : మల్లాది విశ్వనాథ కవిరాజు

మాటలు — పాటలు : సముద్రాల రాఘవాచార్య

ఫోటోగ్రఫీ : పి. వి. కృష్ణయ్యర్

శబ్దగ్రహణం : వి. యస్. రాఘవన్

సంగీతం : జి. పెంచల నరసింహరావు

కళాదర్శకత్వం : వి. ఎం. వతుర్‌కర్

దర్శకత్వం : **జి. రామబ్రహ్మం**

నిర్మాణము : ప్రగతీ పిక్చర్స్ (మదరాస్) లిమిటెడ్



ప్రారంభోత్సవము

పాత్రధారులు

★

| | |
|---|---|
| రాజ్యం | ఉమామహేశ్వరరావు (బి. ఏ., బి. యల్) |
| పార్వతీబాయి | లింగమూర్తి |
| సీతాబాయమ్మ | వంగర వెంకటసుబ్బయ్య |
| హేమలత | కుంపట్ల సుబ్బారావు |
| సామ్రాజ్యం | డాక్టరు సీతాపతిరావు |

ఇంకా మరికొందరు

# "పంతులమ్మ"

కథాసంగ్రహము



నిర్మల

లోకలీలలో మానవజీవనలీల చిత్రమైంది. అతని సంకల్పాలు వేరు. ఫలితాలు వేరు. ఎందుకలా జరుగుతాయో అతనికే అర్థం కావు. మనిషికీ, మనిషికీ మధ్య దాటరాని సముద్రాలు, తీర్చుకోరాని విభేదాలు. ఈ సంఘర్షణలో హాలాహల అమృతఆవిర్భావాలు. ఇలాంటి సంఘటనే పంతులమ్మ చరిత్ర.

నిర్మల, రంగాపురం బాలికా పాఠశాలలో పంతులమ్మ. ఆ పురపాలకాధ్యక్షుడు రావుజీ అనాథాశ్రమంలోనుంచి ఆమెను పిలిచి, తీసుకొనివచ్చి, ఆ వుద్యోగం ప్రసాదించాడు. చిన్నతనంలోనే దిక్కుమాలి, అనాథాశ్రమంలో పెరిగి పెద్దదైన ఆమెకది యెంతో గొప్పసహాయం. కాని, ఆ అమాయకురాలు ఆ దయారహస్యం గ్రహించుకోలేకపోయింది. అప్పుడు అవసరంలేదుకూడా.

అంతలోనే ఆ స్కూలు వార్షికోత్సవం వచ్చింది. ఆ రావుజీగారే అధ్యక్షులు. అందరిపిల్లలతోబాటు నిర్మలకూడా ఆనాటి వినోదాలలో పాలుగొన్నది. ఆనాటి ఆమెరూపం, చలాకీతనం, అతనిరిమ్మను లేవగొట్టినయి. అంతవరకూ ఆయనలో దాగుకొన్న కామపిశాచం గంతులువేయడం మొదలుపెట్టింది. ఆమెకొక బంగారుపతకం బహూకరిస్తానన్నాడు. అది ఆడదలచుకొన్న నాటకానికినాంది. రావుజీ ఆమెకు కావలసిన అన్ని సదుపాయాలూ కలిగించాడు. ఆమెను ఎంతో ప్రేమతో ఆదరించాడు. సూరిశాస్త్రిని సంగీతం నేర్పడానికి నియమించాడు. కొన్నాళ్లకు ఆ పతకం చేతపుచ్చుకొని తన కన్ని దుష్కార్యాలలోనూ తోడూ, మార్గదర్శకుడునైన రాజయ్యతో కలిసి, నిర్మలయింటికివెళ్లి, పతకం సమర్పించుకొని, ఆమె నాట్య ప్రౌఢిని మళ్లీ ప్రశంసించాడు. మామూలు మర్యాదచొప్పున రాకరాక తనయింటికివచ్చిన ఆయనకు కాఫీ అయినా యివ్వవలెననుకుంది నిర్మల. కాలం, కర్మం అలా త్రోసుకొనివచ్చినయి. పంచదార లేదు; ఆమె విస్తుపోయింది. అదోనెపంగా "దానికేం! భోజనానికి వస్తాంరేపు" అని ఆమె కోవిందు తలమీద పెట్టారు. ఏమంటుంది? సరేనంది. పనిలోపని సంగీతం గురువుగార్ని కూడా విందుకు పిలిచింది. ఆయన రాకపోగా మీకా రావుజీతో అంతదోస్తీ మంచిదికాదని వారించాడు. ఆయనకు తెలుసు ఆ చెర్మను నీచబుద్ధి. కాని నిర్మల తనయం దాయనకు గల సద్భావాన్ని తెలిపి, ఆయన మనస్సు మార్చినట్లు నమ్మి, మళ్లీ బతిమాలింది రమ్మని. ఆయన తనమాట మార్చుకొనక ముందుజాగ్రత మంచిదని ఆమెను హెచ్చరించాడు. ఆరాత్రి అన్నప్రకారం రావుజీ, రాజయ్య విందుకు హాజరైనారు. ఏదో మిష పెట్టి రాజయ్య వెళ్లిపోయాడు. రావుజీ నిర్మలముందే త్రాగుడు, వైరిధోరణి మొదలుపెట్టాడు. నిర్మల నివ్వెరపోయింది. సాయంచేస్తుందనుకొన్న విమల కూడా రాజయ్యదారినే వెళ్లింది. అర్ధరాత్రి ఒంటరిగా ఆమె రావుజీచేతిలో చిక్కుకొన్నది. రావుజీ ఆమెమీద అత్యాచారం చెయ్యడానికి ప్రయత్నించాడు. అతని త్రాగుడు, తన సాహసం ఆధారంగా నిర్మల రావుజీ చేయికరచి తప్పించుకొని వెళ్లిపోయింది సూరిశాస్త్రిగారి విద్యాలయానికి. క్షమార్పణ కోరుకొన్నది, ఆశ్రయంకోరింది. ఆయన యిచ్చాడు.



సూరిశాస్త్రి

మరునాడు రావుజీకి యీ సంగతి తెలిసింది. ఆ సంగీతపు



పార్వతమ్మ

శాస్త్రులే యీ పంతులమ్మకు ఆసరా యిచ్చి తన చేయి తప్పించి, తన యింటిలోకి రప్పించుకొన్నాడని గుసగుస. పగ ఆ శాస్త్రి మీదికి తిరిగింది. మరో యెత్తు వేశారు తోడుదొంగ లిద్దరూ. రాజయ్య సూరిశాస్త్రి తండ్రి చైనులుగార్ని కలుసుకొని, శాస్త్రి పంతులమ్మతో బళ్లో మకాం వేశాడనీ, ఆమెను వెంటనే వెళ్లగొట్టమనీ పురియెక్కించాడు; విద్యాలయం యింటి యజమానితో చెప్పి, శాస్త్రిని యింట్లోనుంచి వెళ్లగొట్టమన్నాడు. అంతకుముందు తాను నిశ్చయించిన పిల్లను పెళ్లిచేసుకోననీ శాస్త్రి నిరాకరించటానికి యిది కారణమని చైనులు ఊహించాడు. ఉడికిపోయాడు. చివరిమాట చెప్పివేస్తానని గాంధర్వవిద్యాలయానికి వెళ్లాడు. ఇంతలో రావుజీ అనాథాశ్రమానికి వెళ్లి పంతులమ్మ చెడుసహవాసాలు మరిగి ఉద్యోగం మానివేసిందని, ప్రస్తుతం సంగీతం శాస్త్రులింటిలో వుందనీ బనాయించి ఆశ్రమాధిపతి మనస్సు విరిచివేసివచ్చాడు. ఆ వెంటనే శాస్త్రిని తోడుగా తీసుకొని ఆశ్రమానికి వెళ్లింది. దయానిధి నిర్దయానిధియై ఆమెకు ఆశ్రయం నిరాకరించాడు, ఇప్పుడు మళ్లీ ఆమె దిక్కులేనిదైంది. శాస్త్రి ఆమెకు మరొక ఆసరాదొరికేవరకూ, నేను ఆశ్రయం ఇస్తానని తనబడికి పిల్చుకువచ్చాడు. ఎటు ఎదురుగ తండ్రి చైనులు నిప్పులు కక్కుతున్నాడు. అక్షరాలా కొడుకే శాస్త్రి పట్టుదలలో. మాటలు పెంచుకొన్నారు. అంతలో ఆమెకు పని బర్తరఫు ఉత్తరువు; ఇంటివాడు ఇల్లు ఖాళీచేయమని యెద్దడి; తండ్రి ఆమెను పంపివేయమని తొందర. ఇంతైనా శాస్త్రి తనమాటనిలకడకోసం, ఆ అనాథస్త్రీ రక్షణకోసం ఆమెతోనే బయలుదేరాడు ఆ యిల్లువిడచి. కాని ఆ త్యాగంలో బరువు బాధలు తెలిసిన ఆమె యెంతచెప్పినా శాస్త్రి తన నిశ్చయం మార్చుకోననీ,



తన నిర్ణయం ధర్మబద్ధమనీ ఆమెకు నచ్చచెప్పాడు. ఇరువురూ అదృష్టం ఆధారంగా జీవితం సాగించడానికి కర్మక్షేత్రం వెతుక్కుంటూ బయలుదేరారు. ఎక్కడికో ?

విశాలవిశ్వంలో ఆశ్రయాన్ని వెతుకుతూపోయే వీరిమీద భగవంతుడికి కూడా దయలేకపోయింది. దారిలో దొంగలు వీరి నడ్డగించి, ఉన్న లొడ్డూ లొసుగూ దోచుకున్నారు. బండి ఒకవూరిలోనుంచి పోతూవుండగా చైనులుగారి నెరిగిన మరో బ్రాహ్మణుడు ఆశ్రయం ఇచ్చాడు. కొడుకులులేని ఆ యింటికి యీ యిద్దరే కొడుకూ కోడలూ అయినారు. చెల్లెలు గిరిజ వదినెనూ, అన్ననూ పరసలాడుతూ, పాటలుపాడుతూ ఆనందపెడుతున్నది. కాని నిర్మలకీ ఆటలు రుచించలేదు. నిర్బంధదాంపత్యం ఆమె మనస్సును కలవరపెడుతోంది. ఆరాత్రి యింటియిల్లాలు వరలక్ష్మి, నిర్మలను మొహమాటపెట్టి శాస్త్రిగదిలోనే పండుకోమని పంపించింది. శాస్త్రికీ గోడవేలేదు. నిర్మల గదిలోకివెళ్లినతర్వాత అతనికి నిద్రాభంగం, తనగదిలో ఆ నిర్మల ఫలహారాలపళ్లెంతో తయారు. ఇద్దరూ తర్కించుకొన్నారు. నిర్మల యీ నాటకం తన కిష్టంలేదని మొగమాటంలేకుండా చెప్పివేసింది. అతనికి మాత్రం యిష్టమా ? ఇక్కడున్నంతవరకూ యీ అభినయం తప్పదనీ, రేపే వెళ్లిపోదామనీ నిశ్చయించుకొన్నారు. మరునాడు పొరుగింటిలో పెళ్లి. రమ్మని పిలిచారు. ఈ పెళ్లి కుండీపొమ్మని రామావధాని అంగీకరించాడు. కబుర్ల మధ్యలో గిరిజ నిర్మల మెడ బోసిగా ఉండటంచూచి మంగళసూత్రం ఏదని ప్రశ్నించింది. అన్నీకూడా దొంగలు దోచుకొన్నారని ఆమె బుకాయించింది. గిరిజ తల్లికీ, ఆమె అవధానికీ యీ సంగతి చెప్పి

చైనులు



చేశారు. ముత్తయిదుపిల్ల మంగళ సూత్రం లేకుండా ఉండడమే! ఎంతటి తప్పు! రామావధాని ఒక్క పరుగున వెళ్లి మంగళ సూత్రం పట్టుకు వచ్చాడు. అవధానిభార్యా, గిరిజా అంతా కలిసి, అతన్ని నిర్బంధించారు ఆమె మెళ్లో తాళి కట్టమని. ఏంచేస్తాడు? కట్టకపోతే మొదటికే ముప్పు. తప్పకోని అంతరాత్మతో, తప్పదని ఆమెకు మూగి చూపులతో చెప్పుతూ



చేర్మను రావుజీ

కట్టివేశాడు. పక్కయింట్లో బాజాలతో శృతికల్పి గిరిజ అన్నకూ వదినెకూ పెళ్లిపాట పాడింది. మర్నాడు ఆ గృహస్థులు వారికి పేదోడుగా కొంత డబ్బు చేతిలోపెట్టి, నవజీవనారంభానికి ఆనందాశ్రువులతో సాగనంపారు.

ప్రక్కపట్నంలో సూరిశాస్త్రి నిర్మలమ్మ సంగీతోపాధ్యాయులుగా జీవనం మొదలుపెట్టారు. కాలుపెట్టినవేళ మంచిదే. నలుగురుశిష్యులు దొరికారు. జీవితం చక్కగా సాగిపోతున్నది. కాని మనస్సులలో నిలకడలేదు.

సత్యం దాచిపెట్టడం సాధ్యంకాదు. రావుజీచేసిన, దురాగతాలు క్రమంగా బజారెక్కాయి. నిర్మలకుచేసిన అన్యాయం అందరికీ తెలిసింది. అతని పార్టీవారే ప్రతిపక్షులతో కలిసి, రావుజీ అధికారపతనానికి తోడు పడ్డారు. ఆనోటా ఆనోటా యీ యధార్థం సూరిశాస్త్రి తలిదండ్రులకు కూడా తెలిసింది. తల్లి భర్తను నిలవదీసి యిప్పటికైనా కొడుకు పిల్చుకొని రమ్మని బతిమలాడుకుంది. కాని చైనులు ఏమాత్రం లొంగలేదు. ఆ చింతతో పార్వతమ్మమనస్సు చెడిపోయింది.

నిర్మలమ్మమనస్సుకూడా నానాటికి స్వాధీనం తప్పుతున్నది. నిర్మలపై, ధర్మబద్ధమైన ఆమె హృదయంలో కామరేఖలు తొంగిచూచినయి. నిర్మల ఆ పలుకుబడికి ఎంత లొంగిపోయిందో శాస్త్రి అంతదూరంగావున్నాడు. సైగలతో, సరసాలతో, సామ్యాలతో ఎంతో తన అభిప్రాయాన్ని తెలిపింది నిర్మల. ఆ మూగవాడిచెవి కది యెక్కలేదు. ఒకనాడు సిగ్గువిడిచి, నిన్ను ప్రేమిస్తున్నాననీ, నీవే నా భర్తవనీ స్పష్టపరిచింది.

శాస్త్రి నిర్ఘాంతపడ్డాడు. తానుచేసిన ప్రతిపనీ ఆమె గౌరవం నిలపటానికీ, తనమాట దక్కించుకోటానికే. ఆయనలో ఆవాంఛే లేదు. ఆలోచించుకోనీ సమాధానం చెప్పుతానని అప్పటికి తప్పించుకొన్నాడు. అంతలోనే తల్లి పార్వతమ్మకు జబ్బుగావుందనీ, తాను రాకపోతే జీవించదనీ శిష్యుడు కభురుతెచ్చాడు. ఆమాటే నిర్మలకు తెలుపుతూ చీటీ వ్రాసిపెట్టి యింటికి బయలుదేరాడు. రావుజీ ఎన్నియెత్తులు వేసినా లాభం లేకపోయింది. చివరకు కౌన్సిలులో విశ్వాసరాహిత్యతీర్మానం పెట్టి, ఆయన్ను పదచ్యుతుణ్ణిచేశారు. ఊరంతా ఉత్సవాలతో మారుమోగిపోతున్నది. ఆ సమయానికే శాస్త్రి స్వగ్రామానికీ, స్వగృహానికీ చేరుకున్నాడు. అతన్నిచూడగానే తల్లి మనోవ్యాధి మబ్బులా విచ్చిపోయింది. తండ్రికూడా కొడుకు ఇంటికి తిరిగివచ్చినాడనే సంతోషపడ్డాడు. కాని పరిస్థితులు మళ్లీ విషమించినవి. ప్రాయశ్చిత్తం చేసుకోమని తండ్రీ, చేసుకోనని కొడుకూ తర్జన భర్జన. చివరకు శాస్త్రి ఆ యింటిలో వుండనని మళ్లీ బయలుదేరాడు. ముంగిటిలో నిర్మల ప్రత్యక్షమై తన అపరాధాలు క్షమించమని వేడుకొంటున్నది. కొడుకు వెన్నంటివస్తున్న తల్లి ఆమెనుచూచింది. ఈమెకోసమే తనకీబహిష్కారమని కొడుకు తల్లికి పరిచయంచేశాడు. పరకాయించిచూచింది పార్వతమ్మ ఆమెను. మెడలో మాంగళ్యం మెరిసిపోతున్నది. పెళ్లి ప్రసంగంలో జరిగిందంతా కొడుకు చెప్పివేశాడు. అంతటితో తండ్రి ఆశలన్ని అంతరించినయి. ప్రాయశ్చిత్తంచేసికూడా లాభంలేదు. శాస్త్రితో అన్నాడు, నీ వామెతో జీవించక తప్పదని. అది హిందూధర్మమని శాసించాడు. తల్లి ఉబలాటపడ్డది కోడలుకూడా వచ్చిందని. చైనులు ఆమెతో ఏకీభవించలేదు. ఇది నవయుగారంభవేళ, స్వయం నిర్ణయధర్మాన్ని సాగించుకొమ్మనీ ఆ నిర్మలతో జాతిమతాల కతీతమైన ప్రేమజీవనంచేయమని ఆశీర్వదించాడు; నాధర్మం యితరులకోసం బలిచేసుకోలేనని బాధపడుతూ, తన సంకుచిత లోకంలోకి వెళ్లిపోయాడు భార్యతో. నవయువకులలో శాస్త్రి నిర్మల యీ విశాలవిశ్వంలో అవిచ్ఛిన్న ఆనందమూర్తులై జీవితం సాగించుచున్నారు. నిర్మల మళ్లీ అయింది మామూలు పంతులమ్మ.



## . . . పాటలు . . .

★

### నిర్మల-జానీ

లేవ్‌దొరా లేలేవ్‌దొరా
ఫిర్ మాయిషీమాల్ బనావుంగీ
బనావుంగా-బనాయింగే ॥ లేవ్ ॥

ఖైమికొంటారా_తల్వార్‌కొంటారా
కైజారులున్నాయ్-హాజరున్నాయ్
చూపమంటారా—రహో
చూపమంటారా ॥ లేవ్ ॥

చాకులున్నాయిబిత్తాయిచాకులున్నాయి
చాకులున్నాయ్ బాకులున్నాయ్
చేస్తెరానీ లాకులున్నాయ్
నహి లియేతో నహి మిలేంగే ॥ లేవ్ ॥





— ౨ —

### సూరిశాస్త్రి-నిర్మల

రాగసుధారసమే. అనురాగసుధారసమే
సకలజీవసుఖసాధనమూ ॥ రాగ ॥
రాగముతోనే రాగముకొరకే
త్యాగముయోగము సాగిపోవుగా ॥ రాగ ॥
కమలానాథుని కనుదామరలో
కామినిముంగాలి సొగసులో
ఆమనికోయిల ఆలాపనలో
అన్నిటరాగమె అనురాగమెగా ॥ రాగ ॥

— 3 —

### బండివాని-పాట

సాగించుమురా యువకా ధర్మము
సాగించుమురా యువకా
జీవనరణమున జంకక నీవని ॥ సాగిం ॥
కర్మము కాలము కలసి, నేడు నీ
ధర్మపరీక్షకు పూనెనురా,
మర్మవేదిపై ధీరుడవై—నీ
కర్మరక్కమ్మను త్రోలుమురా ॥ సాగిం ॥





తనవారే తనకెదురై రానీ
తనసకలమ్ము ను ధ్వంసముగానీ
రణమున నిలబడి గెలిచినవాడే
మనుజుడు పురుషుడు చరితార్థుడురా ॥ సాగిం ॥

— ౪ —

గిరిజ

కూయకేకోయిలా కూయబోకే
కూసి నాగుండియలు కోయబోకే
కోయిలా, కోయిలా కూయబోకే ॥ కూ ॥

తీయనిరాగాలు-తీయబోకే
కోయిలా రాగాలు తీయబోకే ॥ కూ ॥

[illegible]

— ౫ —

గిరిజ

ఆనందమానందమాయెనే
మా అన్నయ్య పెండ్లికొడుకాయెనే
మా సూరన్న పెండ్లికొడుకాయెనే
మా ఒదిన పెండ్లికూతురాయెనే
మానిర్మలొదిన పెండ్లికూతురాయెనే
మా అందరికీ ఆనందమాయెనే ॥ ఆ........ ॥





— ౬ —

నిర్మల-కృష్ణవేణి

ఈతీరని నిన్నెరిగిపలుకగా
నాతరమా జగదేకకారణా ॥ ఈ ॥

చేతగాక మును శివవాణీశులె
చేతులు మోడిచి సేవింపగనీదీతీరని ॥ ఈ ॥

— ౭ —

కమల-రాజయ్య

కమ॥ పదరా బైటికిపోదామూ
బంగారురాజా ॥ పదరా ॥

అదురూ బెదురూలేని
బదుకూ చవిచూదాము ॥ పదరా ॥

రాజ॥ చెయిలో నా చెయివేసి
చల్‌నౌజవానంటు
పదవే వేగమెపోదామూ
బంగారురాణీ ॥ పదరా ॥

కమ॥ బంగారురాజా
రాజ॥ బంగారురాణీ





— ౮ —

## పదము

చెఱగుమాసె యేమిసేతురా
దరిజేరనైన వీలుకాదురా ॥ చె ॥
కొరమాలిన దైవమకట
నెలకుసరిగ మూడునాళ్లు
గరితల ఉసురోసుకొనియె ॥ చె ॥
మురిపెముగల మొదటిరళిలో
ముచ్చటైన తీరలేదు
మరియొకతరి కలయుదమని
మురియుచుండ నింతలోనె ॥ చె ॥

— ౯ —

## నిర్మల

తెలియగా లేదాయగా
చాయగానైన తనమనసీయదాయెగా
చూచాయగానైన తనమనసీయదాయెగా॥ ॥ తె ॥
కలికితనమూ మాని కదలింతునందునా (నేను)
చులకనైపోదునో, తులుకునోచెలికాడు॥ ॥ తె ॥
తీయతీయని కలలు పాయలైపోవుగా
రేయిపవలీకోత మాయెదాయెనుగా ॥ తె ॥





— ౧౦ —

## సూరిశాస్త్రి

లేదా-లేదా
పనిలేదా.........పనిలేదా.......
ప్రేమజీవులకు భేదములేదా
జాతిమతాలా భేదములేదా
ప్రేమజీవులకు జాతిమతాలా
భేదములేదా పనిలేదా ॥ ప్రేమ ॥
పావనగంగా యమునలవలె—యీ
జీవసంగమును సహజంకేనా
భావుకులీ పరిణామజీవనము
పావనమనియే తలచెదరా
తలచెదరా.........తలచెదరా

— ౧౧ —

## నిర్మల, పిల్లలు

జై జై మహాంధ్రజననీ
జయ్ మహాంధ్రజననీ
సుహాసినీ-జయ్ మహాంధ్రజననీ
సుభాషిణీ-ప్రేమరూపిణీ
జయ్ జయ్ జయ్ జయ్ మహాంధ్రజననీ॥



... మా హిందీ చిత్రములు .

(లక్ష్మి ప్రొడక్షన్ వారి)

నటీనటులు:
హంస, ఛాయా దేవి, జగ
కే. సి. డే, మున్నా గు
డైరెక్టరు: ప్రఫుల్లా రా

నటీనటులు:
లీలా దేశాయి, జమురాజ్,
దీశ్. కే. సి. డే, మొదలైన
డైరెక్టరు: ఫాని . మజుం

నటీనటులు:
లీలా దేశాయి, పహారి సనా
సునాలినిదేవి, జగదీశ్,
మొదలైన వారు.

డైరెక్టరు: సుధిర్

సౌభాగ్య పిక్చర్స్ వారి

డైరెక్టరు: ద్వారా కోస్లా
నటీనటులు: రతన్ బాయ్. షాజాదీ అండ్ గోప్, మొదలైనవా

గాంధినగర్, బెంగుళూరు సిటీ

THE B. N. K. PRESS, MADRAS.